W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

9-10-2025


07

# నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.


08

# చంద్రబాబుతో ఖమ్మం టిడిపి నేతలు భేటీ

తెలంగాణ తెలుగుదేశంపార్టీ కీలక నాయకులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బుధ వారం నాడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణలో పార్టీ పరిస్థితులు, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో టీడీపీ స్థితిగతులు, నాయకుల సమన్వయం, కేడర్ చైతన్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు,



# మిర్చి మార్కెట్‌లో ఆంధ్ర వ్యాపారి ఆధిపత్యం!

## కోల్డ్‌స్టోరేజ్ గుమస్తాల కమిషన్ కాంప్లెక్స్

- రైతుల మిర్చి 'అప్పలంగా' కట్టబెట్టే తంతు
- ఏఎంసీ చైర్మన్‌కి తలనొప్పిగా మారిన వ్యవహారం
- మధిరలో వ్యాపార స్వేచ్ఛపై ప్రశ్నలు
- లోకల్ వ్యాపారులలో ఆగ్రహం
- కోల్డ్‌స్టోరేజ్ యాజమాన్యం నిశ్శబ్దం రైతుల్లో సందేహాలు

మధిర
మహా

"మధిర వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి వ్యాపారం చుట్టూ వింత కుతంత్రాలు చోటు చేసుకుంటున్నాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉన్నా, అధికారుల పర్యవేక్షణ ఉన్నా అదే పాత తంతు, అదే ఆంధ్ర వ్యాపారస్తుడి ఆధిపత్యం కొనసాగుతోందని వ్యాపార వర్గాల వాదన. కొంతమంది కోల్డ్ స్టోరేజ్ సిబ్బంది అతడి ఆదేశాలకే లోబడుతున్నారని, రైతుల మిర్చిని "మార్కెట్ రేటు"కు కాకుండా "ఆంధ్ర రేటు"కే అమ్మేలా ఒత్తిడి తీసుకు వస్తున్నారని సమాచారం. ఈ వ్యవహారం ఇప్పుడు ఏఎంసీ చైర్మన్, మార్కెట్ శాఖ అధికారులకు తలనొప్పిగా మారింది.


05

# అభ్యర్థుల కోసం అన్వేషణ

స్థానిక ఎన్నికలలో గెలుపు లక్ష్యంగా రాజకీయ పార్టీలు అడుగులు వేస్తున్నారు. అందుకు బలమైన అభ్యర్థులను నిలబెట్టటానికి హ్యహారచన చేస్తున్నాయి. మెజార్టీ స్థానాలను సాధించటానికి ప్రణాళికలు రూపొందిం చుకుంటున్నాయి. ఖరారైన రిజర్వేషన్ల పై పార్టీలు ఇప్పటికే ఒక అంచనాకు వచ్చాయి. ప్రధాన పార్టీల నుంచి అభ్వరులుగా పోటీ చేయటానికి చాలా మంది ఆశవాహులు ఉత్సాహం.


07

# పొత్తులపై మంతనాలు

జడ్పిటిసి ఎంపిటిసి పంచాయతీ ఎన్నికల నేప థ్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పొ త్తులపై మంతనాలు జరుపుతున్నారు. రిజర్వేష న్లు ప్రక్రియ పూర్తి కావడంతో భద్రాద్రి జిల్లా కేంద్రంలో సిపిఎం సిపిఐ కాంగ్రెస్ ఇతర పార్టీల పెద్దలు పొత్తుల విషయంపై చర్చలు కొనసాగిస్తున్నారు.


08

# బీఆర్ఎస్ పవర్‌లోకి వస్తోంది

గ్రామ రాజకీయాలను శాసించే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా ముఖ్యమైనవని,ఇవి నాయకులకు ఆక్సిజన్ వంటివని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా,ఏ రూపంలో వచ్చినా కూడా బీఆర్ఎస్ సిద్ధమేనని, విజయఢంకా మోగించడం తథ్యమన్నారు

FOLLOW: @ANNTELUGU
9-10-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జితేష్ పాటిల్

**భద్రాద్రి బ్యూరో, మహా:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల విధులను సమర్థవంతంగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి(ఎంసీసీ) అమలు ఎన్నికల ప్రక్రియ నిర్వహణ వంటి అంశాలపై ఆయన అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి తన బాధ్యతను కట్టుదిట్టంగా సమన్వయంతో నిర్వర్తించాలని సూచించారు. ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎంసీసీ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, వాటి ఉల్లంఘనకు పాల్పడిన వారిపై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడంతో పాటు సెన్సిటివ్ హైపర్ సెన్సిటివ్ కేంద్రాలను గుర్తించి సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. మండల కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నామినేషన్ల పరిశీలన ఉపసంహరణ గుర్తుల కేటాయింపు వంటి ప్రక్రియలపై సంబంధిత సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు) కార్యాలయాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి అభ్యర్థులు తమ నామినేషన్ ఫారాలను ముందుగానే తనిఖీ చేసుకునే



సౌకర్యం కల్పించాలని సూచించారు. రిటర్నింగ్ ఆఫీసర్లు స్వీకరించిన నామినేషన్లను అదే రోజు సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, ప్రతి రోజు సాయంత్రం నాటికి రోజువారీ నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. తహసీల్దార్లు నోడల్ అధికారులు బృందాల నివేదికలను సేకరించి జిల్లా నోడల్ అధికారులకు పంపాలని సూచించారు. జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియ సంబంధిత ఆర్డీవో సబ్ కలెక్టర్ పర్యవేక్షణలో కొనసాగుతుందని తెలిపారు. తుది అభ్యర్థుల జాబితా ప్రకటించిన తర్వాత బ్యాలెట్ పేపర్ తయారీ ముద్రణను తెలుగు వర్ణమాల క్రమంలో ఖచ్చితత్వంతో నిర్వహించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని కేంద్రాల వారీగా వేరు చేసి భద్రంగా ఉంచాలని ఎంపీడీఓలను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ర్యాలీలు, సమావేశాలు, లౌడ్ స్పీకర్ల వినియోగానికి సంబంధించి పోలీసుల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి అక్టోబర్ 11వ తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు జరగనుంది. అక్టోబర్ 12న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 13న అప్పీల్ స్వీకరణ, అక్టోబర్ 14న అప్పీల్ విచారణ జరగనున్నట్లు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు అక్టోబర్ 15వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఉండగా అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారని వివరించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా చట్టబద్ధంగా సమన్వయంతో నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నోడల్ అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లూరి పల్లవి ప్రతిభకు మంత్రి తుమ్మల అభినందనలు





**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచిన తాళ్లూరి పల్లవి ప్రతిభను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా అవార్డు అందుకున్న పల్లవి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్‌గా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల, పల్లవి తల్లిదండ్రులను సత్కరించి, పల్లవి చూపించిన ప్రతిభను ప్రశంసించారు. పల్లవిలా ప్రతి విద్యార్థి కష్టపడి చదివి, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చాలని మంత్రి ఆకాంక్షించారు.

# పెట్రోల్ బంక్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్





**ఖమ్మం, మహా:** స్తంభాద్రి పోలీస్ వెల్ఫేర్ ఫీలింగ్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కొణిజర్ల పోలీస్ స్టేషన్ ప్రక్కన ఏర్పాటు చేసిన హెచ్ పి సి యల్ పెట్రోల్ బంకును బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ద్వారా నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించడమే కాకుండా దీనిపై వచ్చే ఆదాయాన్ని పోలీసు సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఎస్బి ఏసీపీ మహేష్, ఏ ఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, నఫ్సాద్ .టి.ఎన్. (వరంగల్ పిఓహెచ్పిసిఎల్ చీఫ్ రీజినల్ మేనేజర్) సమ్మయ్య. (సేల్స్ ఆఫీసర్) సంకేత్ (ఇంజనీరింగ్ ఆఫీసర్)బి. రాహుల్(ఇంజనీరింగ్ ఆఫీసర్) సిఐ సాగర్,, అర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, నాగుల్ మీరా, కొణిజర్ల ఎస్సై సూరజ్ పాల్గొన్నారు.

# జిల్లా బీజేపీ కార్యదర్శిగా రాఘవరావు ఎంపిక



**సత్తుపల్లి,మహా:** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాయుడు రాఘవరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా సహచర మిత్ర బృందం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో నిరుపేద రైతు కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు అన్నారు. రాజకీయాల్లో ప్రవేశించిన అనతి కాలంలోనే భారతీయ జనతా పార్టీలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్, కార్యదర్శి కార్తీక్ యాదవ్, బట్టి సాయి యాదవ్ పాల్గొన్నారు.

# దీపావళి మందులను నిల్వ ఉంచితే చర్యలు



**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాచలంలో దీపావళి టపాసుల అక్రమ స్థావరాలపై టాస్క్ ఫోర్స్, భద్రాచలం పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించినట్లు భద్రాచలం సీఐ నాగరాజు తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు దీపావళి టపాసుల అక్రమ నిల్వలపై జిల్లా టాస్కోఫోర్స్, భద్రాచలం పోలీసులు సంయుక్తంగా దాడులను నిర్వహించినట్లుగా పేర్కొన్నారు. భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ, ఇండస్ట్రీయల్ ఏరియా, గ్యాస్ గౌడన్ ఏరియాలలో జనావాస ప్రాంతాలలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా దీపావళి మందులను నిల్వ ఉంచిన నలుగురు వ్యక్తులపై భద్రాచలం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడమైందని పేర్కొన్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా నియమ నిబంధనలను పాటించకుండా దీపావళి టపాసులను అక్రమంగా నిల్వ ఉంచితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. టపాసులను అక్రమంగా నిల్వ ఉంచినట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 నకు గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, సీఐ నాగరాజు కోరారు.

మహా పత్రిక
ANN తెలుగు

# స్నేహితుడు కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



కారేపల్లి, మహా:తోటి స్నేహితుడు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి అండగా నిలిచారు తనతో పదో తరగతి చదివిన స్నేహితులు. సింగరేణి మండలం పేరేపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాలీమ్ సింగరేణి మండల కేంద్రం లోని ప్రభుత్వ జిల్లాపరిషత ఉన్నత పాఠశాలలో 1993 లో పదో తరగతి చదివాడు. గత నెల రోజుల క్రితం గుండె పోటుతో హైదరాబాద్ లో అతను మరణించాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు బుధవారం నాడు వారి స్వగృహం పేరేపల్లి గ్రామానికి వెళ్లి వారి దశ దిన కర్మలకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాటి పదో తరగతి బ్యాచ్ స్నేహితులు అంతా కలిసి జమ చేసిన రూ. 30,000 వేల రూపాయలు ఖాలీమ్ భార్యకు,కుమారుడికి అందజేశారు.మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కందుల ప్రసాద్,సాగర్,రాంబాబు, లక్ష్మణ్, శంకర్, భీమావరపు రవి, సి హెచ్ రమేష్, సామినేని రవి,డిందిగల రవి, వేములూరి వీరభద్ర చారి, పులకాని దేవేందర్ రెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా స్థాయిలో నవోదయ మోడల్ పరీక్ష



**బూర్గంపహాడ్ మహా:** బ్రిలియంట్ నవోదయ కోచింగ్ సారపాక ఆధ్వ ర్యంలో 2025- 26 సంవత్సరం కై జరగబో యే నవోదయ మెయిన్ పరీక్ష వ్రాయబోయే వి ద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించుట కు ఈ నవోదయ మోడల్ పరీక్షను భద్రాచలం బస్టాండ్ వెనుక సిద్దార్ధ ఒకేషనల్ కాలేజ్ లో ఈ ఆదివారం ఉదయం 9:30 నిమిషాలకు ని ర్వహించనున్నట్లు బ్రిలియంట్ నవోదయ కోచిం గ్ చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్ తెలిపారు. మెంట ల్ ఎబిలిటీ, మాథ్స్, లాంగ్వేజెస్ పై ఈ మోడ ల్ పరీక్ష ఉంటుందని నవోదయ స్కూల్ కి అప్లై చేసుకున్న తెలుగు,ఇంగ్లీష్ మీడియం విద్యా ర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో గలరని ఆయన పేర్కొన్నారు. ఈ మోడల్ పరీక్ష లో మొదటి మూడు ర్యాంక్ లు సాధించి న విద్యార్థులకు కోచింగ్ ఉచితం గా ఇవ్వబడు నని ఆయన అన్నారు.నవోదయ మోడల్ పరీక్ష రాయబోవు విద్యార్థులు ఒక్క రోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోవాలని,పూర్తి వివరా లకై 9866283566,7675040619 సంప్రదించాలని ఆయన అన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం సులానగర్ వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో హెల్త్ క్యాంపులు బద్దుతండా స్టేషన్ తలకలపూడి గుండ్లమాడు రోడ్డు గుంపు గ్రామాలలో క్యాంపులు నిర్వహించి ప్రజలకు రోగాల బారిన పడకుండా సీజనల్ వ్యాధులతో జ్వరాలు ప్రభలకొంండ మందులను సరఫరా చేశారు.

# విద్యా వ్యవస్థకు చెదలు పట్టిస్తున్న రేవంత్ సర్కార్

బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి

**కొత్తగూడెం టౌన్, మహా:** నిరుపేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు వరమైన బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ స్కీమ్ ను భూస్థాపితం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి విమర్శించారు. బుధవారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని మండిపడ్డారు. పలక బలపం పట్టి పాఠశాలల్లో ఉండాల్సిన చిన్నారులను రోడ్డున పడేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అని విమర్శించారు. బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ స్కీమ్ నిధులును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ మంత్రి కాదు వాయిదాల మంత్రిగా, వాటాల మంత్రిగా ఘనత సాధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ వంటి సంఘటనలు జరుగుతున్న పట్టించుకోని పరిస్థితి నెలకొందన్నారు. 2 వేల ప్రభుత్వ పాఠశాలల మూసి వేయ పడ్డాయని ఆరోపించారు. గ్రూప్ -1లో గోల్ మాల్, బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ స్కీమ్ నిధులు కేటాయించకపోవడం విచారకరమన్నారు. పెండింగ్ లో ఉన్న




స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లు విడుదల చేయకపోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూజారి లేని గుడి లాగా పంతులు లేని బడి లాగా వైద్యుడు లేని వైద్యశాల లాగా తయారైందన్నారు. 55 సార్లు రేవంత్ రెడ్డి ఢిల్లీకి గిరగిర తిరగడానికి 200 కోట్లు హెలికాప్టర్లకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. తిరగడానికి డబ్బులు ఉన్నాయి గాని సంక్షేమానికి ఉండవా అని ప్రశ్నించారు. గడిచిన 22 నెలల కాంగ్రెస్ పాలన చూస్తే రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళికతో కాంగ్రెస్ లోకి వచ్చి కాంగ్రెస్ ను భూస్థాపితం చెయ్యడానికి కంకణం కట్టుకున్నట్టున్నట్లు కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని విమర్శించారు. తెలుగుదేశంలో ఈయన పెత్తనం చేసి డబ్బు బ్యాగులతో దొరికి ఆ పార్టీని తెలంగాణలో భూ స్థాపితం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్ తెచ్చిన ఏ పథకాన్ని రేవంత్ రెడ్డి సక్కగా నడవనివ్వడం లేదని మండిపడ్డారు. 108ను, ఆరోగ్య శ్రీని రాష్ట్రంలో నడకుండా చేశాడని ఆరోపించారు. 108 వాహనాలకు కనీసం డీజిల్ కూడా పోయడం లేదని ఆరోగ్య శ్రీ బిల్లులు చెల్లించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంకుబాపన అనుదీప్, తొగరు రాజశేఖర్, కర్నే మురళి, పూల రవీందర్, మునీర్, పోతురాజు రవి, భూపతి శ్రీను, మూడ్ జయరామ్, లావుడ్యా రమేష్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి వ్యతిరేకంగా లౌకిక పార్టీలతో అవగాహన

**మణుగూరు, మహా:** రాజకీయ విధానాలకు లోబడే పొత్తులకే సిపిఎం కట్టుబడి ఉంటుందని, బిజెపికి వ్యతిరేకంగా లౌకిక ప్రజాతంత్ర పార్టీలతో ఎన్నికల అవగాహన కుదుర్చుకుంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్యలు అన్నారు. బుధవారం స్థానిక సిపిఎం భవనంలో దామల్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన మండల కార్యదర్శుల సమావేశంలో వారు మాట్లాడారు. కుంజ కృష్ణకుమారి ప్రజా ప్రతినిధిగా నిస్వార్థంగా ప్రజలకు సేవలందించారని, ప్రజా సమస్యలపై తుది శ్వాస వరకు పోరాటాలు సాగించారని వారు గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం విధానం ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎన్నికలను సాధనంగా ఉపయోగించు కుంటామని, ప్రజా పాలనకు అంకితమైన లౌకిక శక్తులతో కలసి ముందుకు సాగుతామన్నారు. ఎవరితో పొత్తు లేకున్నా పార్టీకి బలం ఉన్న ప్రతి చోట అభ్యర్థులను నిలబెడతామని మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మతతత్వ పార్టీలకు స్థానిక సంస్థల




ఎన్నికల్లో చోటు ఇవ్వరాదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, మడి నరసింహారావు, పిట్టల నాగమణి, బొల్లం రాజు, తోట పద్మ, కుంజా రాజు, కుంజా నరసింహారావు, కుంజా శ్రావణ్ కుమార్, కోంద్రు గౌరీ, ములకల ఉత్తమ్, కారం భీమయ్య, ఎస్.కె. ఖతిజా బేగం, సున్నం మల్లేష్, తాటి నరసింహారావు, దొడ్డి నిర్మల, ఆర్.శ్రీను, ఎం.సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలి





**నేలకొండపల్లి, మహా:** స్థానిక ఎన్నికలలో తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల కేంద్రంలో ఎన్నికల ప్రిసిడింగ్, అసిస్టెంట్ ప్రిసిడింగ్ అధికారులకు బుధవారం శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఎన్నికల నియమావళి ప్రకారమే విధులు చేపట్టాలని అన్నారు. వివాదాలకు తావులేకుండా విధుల పట్ల అప్రమతంగా ఉండాలని సూచించారు. స్థానిక ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ శిక్షణ లో రిసోర్స్ పర్సన్ పెద్ది జగన్నాథం పీవో, ఏపీవో బాధ్యతలు, విధులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పీవో, ఏపీవోలు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎన్నికల విధులను నిర్వహించాలి

జిల్లా సహకార, ఎన్నికల వ్యయ నోడల్ అధికారి గంగాధర్



**ఖమ్మం,మహా:** ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా సహకార అధికారి గంగాధర్ అన్నారు. జిల్లా సహకార, ఎన్నికల వ్యయ నోడల్ అధికారి గంగాధర్ బుధవారం డి.పి.ఆర్.సి. భవనంలో జోనల్ అధికారులు, అకౌంటింగ్ బృందాలు, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టీ., వీ.ఎస్.టి , వీ.వీ.ఎస్. బృందాలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సహకార , ఎన్నికల వ్యయ నోడల్ అధికారి గంగాధర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన మేర ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ బృందాలను ఏర్పాటు చేసామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, అక్రమ నగదు బంగారం, ఇతర ముఖ్యమైన ఆభరణాలు, ఉచితాల పంపిణీని అరికట్టేందుకు ఈ బృందాలు కట్టుదిట్టంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణీనీ గుర్తించడం, రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, రికార్డు చేయడం చాలా కీలకమని, ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు ఎన్నికల వ్యయ వివరాల నమోదు ఒక అంశమైతే, ఎన్నికల నోటిఫికేషన్ నుంచి కౌంటింగ్ ముగిసే వరకు మరో ఎత్తుగా ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. శిక్షణ లో జిల్లా ఆడిట్ అధికారి భూక్యా హుస్సేన్ నాయక్, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్ ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో జోనల్ అధికారులు, నిఘా బృందాల అధికారులు, పాల్గొన్నారు.

## నేటి నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం



**నేలకొండపల్లి, మహా:** మండల ప్రాథేశిక నియోజకవర్గం, మరియు జడ్పీటీసీ ఎన్నికల కు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య తెలిపారు. బుధవారం తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు....ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల కార్యక్రమం కు సిద్ధం చేసినట్లు తెలిపారు. 18 ఎంపీటీసీ లకు గాను, 6 క్లస్టర్లు...జడ్పీటీసీ మరో ప్రత్యేక క్లస్టర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేలకొండపల్లి క్లస్టర్స్-1 లో నేలకొండపల్లి-ఎంపీటీసీ 1,2,3 స్థానాలకు మండల విద్యాశాఖాధికారి కార్యాలయం లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. గువ్వలగూడెం, నాచేపల్లి, ముజ్జుగూడెం ఎంపీటీసీ స్థానాలకు ఎంపీడీవో క్లస్టర్స్ లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పైనంపల్లి, బైరవునిపల్లి, మంగాపురంతండా ఎంపీటీసీ లకు ఎంపీడీవో క్లస్టర్స్, చెరువుమాధారం, రాయగూడెం, అప్పలనరసింహాపురం ఎంపీటీసీ స్థానాలకు స్త్రీ శక్తి భవన్ క్లస్టర్-1 లో, మోటాపురం, రాజేశ్వరపురం, కోరట్లగూడెం ఎంపీటీసీ స్థానాలకు స్త్రీ శక్తి భవన్ క్లస్టర్-2 లో నామినేషన్ అందించాలని కోరారు. అదే విధంగా జడ్పీటీసీ ఎంపీడీఓ కార్యాలయం 7 వ క్లస్టర్స్ లో నామినేషన్ లు స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రతీ క్లస్టర్ కు రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్స్ రిటర్నింగ్ అధికారి, ఒక కంప్యూటర్ ఆపరేటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ కు అందరూ సహకరించాలని కోరారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు డిక్షనరీలు తోడ్పడతాయి



**మణుగూరు, మహా :** మణుగూరు జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత డిక్షనరీల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ నాగబాబు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎంఈఓ స్వర్ణజ్యోతిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ నాగబాబు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు బలపడేందుకు డిక్షనరీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టిన మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ అభినందనీయమైనదన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ మాట్లాడుతూ, పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే పునాది బలంగా ఉండాలని. ఆ పునాది కోసం ఈ డిక్షనరీలు తోడ్పడతాయన్నారు. ఎంఈఓ స్వర్ణజ్యోతి మాట్లాడుతూ, ఇంతకుముందు ఈ సంస్థ సరస్వతి దేవి విగ్రహాన్ని పాఠశాలకు అందించిందని. ఇప్పుడు విద్యార్థులకు డిక్షనరీలు ఇవ్వడం మరో గొప్ప సేవ చేయడమేనని కొనియాడారు. మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవాధ్యక్షుడు గంగాధర వీరయ్య మాట్లాడుతూ.. సంస్థను 2022లో స్థాపించామని. నాటి నుంచి వేసవిలో చలివేంద్రాలు, మహిళా దినోత్సవాలు, మట్టి గణపతుల పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. విద్యార్థులకు డిక్షనరీలు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు నిమ్మనగోటి వీరయ్య, ఉప్పాడ అనిత, దామర మల్లయ్య, రావులపెంట నరసరావు, తిగుల శ్రీనివాసరావు, సత్యనారాయణ, మాడుగుల నరసరావు, తరంగిణి, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల స్పెషల్ ఇన్సెంటివ్ జమ చేయాలి



**మణుగూరు, మహా :** మణుగూరు ఏరియాలో స్పెషల్ ఇన్సెంటివ్ (ప్రత్యేక ప్రోత్సాహకం) తమ బ్యాంక్ ఖాతాల్లో జమ కాని కాంట్రాక్ట్ కార్మికులు, ప్రైవేట్ వాహన డ్రైవర్లు, సోలార్ విద్యుత్ ప్లాంట్ వర్కర్లు బుధవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఏరియా పర్సనల్ మేనేజర్ సింగు శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం (ఇఫ్టు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ.. వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లకు చెందిన కాంట్రాక్ట్ కార్మికులు, వైద్య సిబ్బంది, వాహన డ్రైవర్లు, క్లీనర్లు ఇప్పటికీ 5,500 రూపాయల స్పెషల్ ఇన్సెంటివ్ పొందలేదని, వెంటనే వారి ఖాతాల్లో జమ అయ్యేలా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. కెసిఎస్‌పి రోడ్స్, ఏరియా హాస్పిటల్, కూనవరం సివిక్, ఎస్‌టిపి ప్లాంట్, సిఎస్‌పి వ్యాగన్ క్లీనింగ్, షేల్ పికింగ్, ఓసి%-%2 వాషింగ్ ప్లాంట్, ఓసి%-%4 బెల్ట్ క్లీనింగ్, కోల్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు, క్లీనర్లు, సోలార్ విద్యుత్ ప్లాంట్ సెక్యూరిటీ గార్డులు వంటి విభాగాలకు చెందిన కాంట్రాక్ట్ కార్మికుల ఖాతాల్లో కూడా ప్రోత్సాహకం ఇంకా జమ కానందున తక్షణమే జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అయిన కోరారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు ది దయాకర్, డి దుర్గా, కే వెంకటరమణ, కరణం రమాదేవి, రాజు, టి రాము, కే కురుమూర్తి, కే రవి, కె వీర్రాజు, ఎం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వైద్య సేవలు



**భద్రాద్రి బ్యూరో, మహా:** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని సింగరేణి జిఎం పర్సనల్ కవితా నాయుడు నాయుడు తెలిపారు. సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం అమలు చేయుట కొరకు బుధవారం కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్ల ఉద్యోగుల సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం జరిగింది. ముందుగా ఈ పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కవితా నాయుడు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించే ఉద్దేశ్యంతో సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ చొరవతో సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈఎస్ఐ సదుపాయం కలిపించబోతున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ముందుగా కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం ఏరియాల నాన్-మైనింగ్ కాంట్రాక్టు కార్మికులకు పైలట్ ప్రాజెక్టు కింద ఈఎస్ఐ సదుపాయం కల్పించటానికి కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్ల ఉద్యోగులకు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ ఈఎస్ఐ పథకంలో సభ్యత్వం పొందుటకు కాంట్రాక్ట్ ఉద్యోగుల నెల జీతం 21,000 లోపు ఉండాలని, అదే విధముగా మొదటి దశ సభ్యత్వ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో 10 లేదా అంతకంటే ఎక్కువ మంది కాంట్రాక్టు ఉద్యోగులు గల కాంట్రాక్టర్లకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నామని, రెండవ దశలో 10 మంది కంటే తక్కువ కాంట్రాక్టు ఉద్యోగులు గల కాంట్రాక్టర్ల కు కూడా అవకాశం కల్పించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ ఈఎస్ఐ పథకం ద్వారా కాంట్రాక్టు కార్మికులకు వైద్య సదుపాయంతో పాటు భీమా సౌకర్యం కూడా ఉంటుందని కావున ఈ సదుపాయాన్ని కాంట్రాక్టర్ల ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం(పర్సనల్) కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) వై.వి.ఎల్.వరప్రసాద్, జివి మోహన్ రావు, ఖమ్మం ఈఎస్ఐసి బ్రాంచ్ మేనేజర్ జి.సాయి కుమార్, డివైపిఎం నరేన్ చక్రవర్తి, అధికారులు, కాంట్రాక్టర్లు కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే




**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బానోత్ లాలూ నాయక్ దేగలమడుగు సమీపంలోని కొత్తగూడెం, ఖమ్మం ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పాటుచేసిన బికేఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహన దారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందజేసి వాహన దారుల మన్ననలు పొందుతూ అనతి కాలంలోనే వ్యాపార పురోభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీరహనుమంతరావు, అర్జునరావు, రాజశేఖర్, మంగీలాల్, మధుసూదన్ రావు, సతీష్ కుమార్, లచ్చు నాయక్, నర్సింహారావు, మధు, సతీష్, కిషన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమానికి వితరణ, సహపంక్తి భోజనాలు..



**మణుగూరు/అశ్వాపురం, మహా:** మణుగూరు ఏరియా సింగరేణి ఓసి-2 ఎస్ అండ్ డి ఎలక్ట్రికల్ మెయింటినెన్స్ సెక్షన్‌లో పనిచేస్తున్న నాగుల సతీష్-రజిత దంపతులు కుమారుల పుట్టినరోజు సందర్భంగా ఆరిఫా అండ్ రోషిని వృద్ధాశ్రమానికి బుధవారం క్వింటా బియ్యం విరాళంగా అందజేసి, వృద్ధులతో సహ పంక్తి భోజనాలు నిర్వహించారు అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి సభ్యుడు యస్.డి నాసర్ పాషా మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం చిన్నారుల జన్మదిన సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా కార్యకర్త అవార్డు గ్రహీత నాగుల జ్యోతి, యశోద పద్మ, నాగుల సుగుణ, వెంకటి, రవికుమార్, మహేష్, గాయత్రి, వృద్ధాశ్రమ నిర్వాహకుడు షేక్ మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామాగా అంగన్వాడి కేంద్రాలు ఉండాలి




**భద్రాద్రి బ్యూరో, మహా:** ప్రతి అంగన్‌వాడీ కేంద్రం బాలల సమగ్రాభివృద్ధికి కేంద్రబిందువుగా మారాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. కొత్తగూడెంలో ప్రకాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారుల హాజరు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పర్యవేక్షణ, విద్యా కార్యక్రమాల అమలు విధానాలను సమీక్షించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, పిల్లలకు సమయానికి ఆహారం పాలు గుడ్లు అందజేయాలని ఆదేశించారు. అలాగే గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు అందించే పోషకాహార పథకాలు సక్రమంగా అమలవుతున్నాయా అనే విషయంపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ భవనం పరిశుభ్రత, పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, నేర్చుకునే సామగ్రి వాడకం తదితర అంశాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

# అభ్యర్థుల కోసం అన్వేషణ!

రంగంలోని వివిధ శాఖల అధికారుల రహస్య సర్వే...

గెలుపు గుర్రాలకే టిక్కెట్ల కేటాయింపు లక్ష్యం



**నేలకొండపల్లి, మహా:** స్థానిక ఎన్నికలలో గెలుపు లక్ష్యంగా రాజకీయ పార్టీలు అడుగులు వేస్తున్నారు. అందుకు బలమైన అభ్యర్థులను నిలబెట్టటానికి వ్యూహారచన చేస్తున్నాయి. మెజార్టీ స్థానాలను సాధించటానికి ప్రణాళికలు రూపొందించుకుంటున్నాయి. ఖరారైన రిజర్వేషన్ల పై పార్టీలు ఇప్పటికే ఒక అంచనాకు వచ్చాయి. ప్రధాన పార్టీల నుంచి అభ్యరులుగా పోటీ చేయటానికి చాలా మంది ఆశవాహులు ఉత్సాహం.చూపుతున్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు పోటీ చేయాలనుకునే వారి పేర్లను కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ సేకరిస్తున్నాయి. అన్ని పార్టీల హైకోర్టు తీర్పు కోసం ఎదురుచూస్తున్నారు. గురువారం మధ్యాహ్నం వరకు నరాలు తెగే ఉత్కంఠత నెలకొంది. న్యాయస్థానం ఇచ్చే తీర్పు ఆధారంగా ముందుకు వెళ్లాలని భావిస్తున్నాయి.

## బీఆర్ఎస్..బీజేపీలు అభ్యర్థులు ఖరారు....

పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్, బీజేపీ లు ఇప్పటికే అభ్యర్థుల ను ఖరారు చేసినట్లు తెలుస్తుంది. స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలని... కాంగ్రెస్ ను ఢీకొనాలని బీఆర్ఎస్ అభ్యర్థులను సిద్ధం చేసి ఉంచారు. రిజర్వేషన్ల ప్రకారం బలమైన అభ్యర్థుల కోసం అన్వేషిస్తున్నారు. కోర్టు తీర్పు తరువాత అభ్యర్థుల వివరాలు ప్రకటించనున్నట్లు నాయకులు పేర్కొంటున్నారు. బీజేపీ మండల కమిటీలు ఎంపీటీసీ, సర్పంచ్ల జాబితా రెడీగా ఉన్నట్లు సమాచారం. బూత్ స్థాయి నుంచి కార్యకర్తల వరకు అందరిని సంప్రందించిన తరువతే అభ్యర్థికి భీ ఫాం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పార్టీ నాయకుడు ఒకరు చెప్పారు.

## సోషల్ మీడియా వేదికగా ప్రచార జోరు....

జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల నేపధ్యంలో ఆశావహాలు సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తాము పోటీ చేస్తున్నామని...మీ దీవెనలు కావాలని.... తనను గెలిపిస్తే ఈ అభివృద్ధి పనులు చేస్తామని వాట్సాప్ ద్వారా ప్రకటిస్తున్నారు. దీంతో ప్రత్యర్థి వరం కూడా పోటా పోటీగా గ్రూపులలో పోను కావాలని.... తనను గెలిపిస్తే ఈ అభివృద్ధి పనులు చేస్తామని వాట్సాప్ ద్వారా ప్రకటిస్తున్నారు. దీంతో ప్రత్యర్థి వర్గం కూడా పోటా పోటీగా గ్రూపులలో పోస్టు చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో వార్ ను తలపించే విధంగా పోస్టులు పెడుతున్నారు. పాలేరు లో ఎక్కువగా యువత పోటీలో ఉండేందుకు పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. హైకోర్టు తీర్పు ను బట్టి మరింత మంది ప్రముఖులు బరిలో నిలవాలని యోచిస్తుండటంతో ప్రధాన పార్టీలు నడుమ రసవత్తర పోటీ అనివార్యమని సోషల్ మీడియా వేదిక గా ప్రచారం జరుగుతుంది. మొత్తం మీద స్థానిక పోరుకు పల్లెలు సై అంటున్నాయి.

## కాంగ్రెస్ లో అభ్యర్థుల వడపోత....

స్థానిక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ పార్టీ అచితూచి అడుగులు వేస్తుంది. పాలేరు నియోజకవరంలో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ.సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. తొలుత పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేశారు. ఆ కమిటి స్థానికంగా ప్రత్యేక సమావేశంను ఏర్పాటు చేసి అభ్యర్థుల పేర్లు ను సేకరిస్తుంది. ఈ పేర్లలో అభ్యర్థుల ఎవరైతే గెలుస్తారు... ఎవరిని ఎంపిక చేయాలనే విషయం లో కీలకంగా లోతుగా ఆరా తీస్తుంది. ఇందు కోసం వివిధ శాఖల అధికారులు క్షేత్ర స్థాయి లో సర్వే చేసి మంత్రి కి అందించినట్లు సమాచారం. కాగా ప్రవేట్ నిపుణులతో కూడ రహస్య సర్వే చేయించినట్లు తెలుస్తుంది. పాలేరు లో అభ్యర్థులు మొత్తం విజయం రహస్య సర్వే చెయించినట్లు తెలుస్తుంది. పాలేరు లొ అభ్యర్థులు మొత్తం విజయం సాధించేందుకు ముందుగానే అభ్యర్థుల వద్దనే తెలాలని తగిన చర్యలు తీసుకుంటున్నారు. వివిధ శాఖల అధికారులు... ప్రవేట్ సర్వేలు ఇచ్చిన నివేదిక ఆధారంగా మంత్రి శ్రీనివాసరెడ్డి టిక్కెట్లు ఇవ్వనున్నట్లు తెలుస్తుంది.

# హాస్టళ్లలో పరిశుభ్రతపై డీఎంహెచ్‌ఓ సూచనలు

**ఖమ్మం, మహా:** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కళావతి భాయ్ బుధవారం ఖమ్మం పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ కళాశాల, ఎస్సీ-ఎస్టీ హాస్టళ్లను సందర్శించారు. హాస్టల్ వంటశాల, ఆహార నిల్వ గదులు, భోజనశాల, వసతి గృహాలను పరిశీలించి పరిశుభ్రత, ఆహార నాణ్యతపై సూచనలు చేశారు. డీఎంహెచ్‌ఓ వంటశాలలో శుభ్రత, నీటి శుద్ధి వ్యవస్థ, వ్యర్థాల నిర్వహణ పద్ధతులు సక్రమంగా ఉండాలని సూచించారు.

# కాబోయే వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**మహా, తల్లాడ:** పట్టణానికి చెందిన రాయల గోవిందరావు, మాధవి దంపతుల కుమార్తె మౌనికకు హైదరాబాదుకు చెందిన అమర్ నాథ్ తో నిశ్చయ తాంబూలాలు వేడుక బుధవారం తల్లాడ పట్టణంలోని స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, దీవెల వెంకటేశ్వరావు హాజరై కాబోయే వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు.

# పెద్దమండవలో పైసా వసూల్

- డబ్బులు ఇస్తేనే ఇసుక ట్రాక్టర్లు కదులుతాయంటున్న కొందరు గ్రామస్తులు
- లేదంటే వెనక్కి వెళ్లాల్సిందే
- ఇందిరమ్మ ఇండ్ల ట్రాక్టర్ అయిన డబ్బులు ఇయ్యాల్సిందే
- డబ్బుల కోసం డిమాండ్ చేస్తున్న పలువురు: ట్రాక్టర్ల యజమానులు ఆవేదన
- పట్టించుకోని అధికారులు

**ముదిగొండ, మహా:** నిత్యవసర వస్తువుల్లో ఇసుక కూడా భాగమైంది.ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో ఇసుకకు మరింత ప్రియంగా మారి డిమాండ్ జరిగింది. దీంతో ట్రాక్టర్ల యజమానులకు ఇసుక వరమైంది. మండలంలోని గంధసిరి,పెద్దమండవ మున్నేరుల నుండి నిత్యం అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.పెద్దమండవ గ్రామం లో ఇసుక ట్రాక్టర్ల రాకపోకలకు రోడ్లు ధ్వంసం అవుతూ దుమ్ము,ధూళితో ఇబ్బందులు పడుతున్నామంటూ గ్రామానికి చెందిన కొందరు గ్రామస్తులు బుధవారం ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్నారు.రోడ్లు ధ్వంసం పేరుతో గ్రామస్తులు ట్రాక్టర్ నుండి డబ్బులు డిమాండ్ చేస్తూ అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారు.పెద్దమండవలో పైసా వసూల్ నిర్విరామంగా కొనసాగుతుంది.డబ్బులు ఇస్తేనే ఇసుక ట్రాక్టర్లు కదులుతాయంటూ,లేకుంటే వెనక్కి పోవాల్సిందే.ఇందిరమ్మ ఇసుక ట్రాక్టరైన సరే డబ్బులు ఇవ్వాల్సిందేనంటూ కొందరు గ్రామస్తులు ట్రాక్టర్లను ఆపి బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఇసుక ట్రాక్టర్ల యజమానులు చెప్పున్నారు. మున్నేరు నుండి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల నుండి డబ్బులు ఇవ్వడం లేదని



ఇసుక ట్రాక్టర్లను ఆపి గ్రామంలోనే కొందరు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ట్రాక్టర్ల వారు లబోదిబోమంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం కూపన్ లతో ఇసుక రవాణా చేస్తున్న కొందరు గ్రామస్తులు స్వార్థం కోసం ట్రాక్టర్లను ఆపుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని,ఇసుక రవాణాదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో ఇసుక ట్రాక్టర్లను ఆపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కోరుతున్నారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి

**ముదిగొండ, మహా:** ఎన్నికల నియమావళిని పాటించి, పారదర్శకంగా విధులు నిర్వహించాలని జడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల ప్రత్యేకాధికారి మహేష్ అన్నారు.ముదిగొండ రైతు వేదికలో ఏపీఓ,పిఓలకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో తాహశీల్దార్ కె సునీతఎలిజిబెత్,ఎంపిడిఓ ఎస్ శ్రీధర్ స్వామి, ఎంపీఓ వాల్మీకి కిషోర్, మండల పరిషత్ కార్యాలయ సూపర్డెంట్ బండి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల ద్వారానే బంగారు భవిష్యత్తు





**భద్రాద్రి బ్యూరో, మహా:** క్రీడల ద్వారానే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. కొత్తగూడెం ప్రకాశం మైదానంలో బుధవారం ఏర్పాటుచేసిన 69వ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి క్రీడలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని విజేతలైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, అదేవిధంగా ప్రతి క్రీడాకారుడు క్రీడల ద్వారానే బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఏ విధమైన సహాయానికైనా డివైఎస్ఓ ద్వారా తనను సంప్రదించాలని తెలిపారు. బాల బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి, తరువాత ఉమ్మడి జిల్లా జట్టుతో కలిపి రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఎస్ జి ఎఫ్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ పరంధామ రెడ్డి, డిసిఇబి సెక్రెటరీ నీరజ, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులైన ప్రేమ్ కుమార్, యనమదల వేణుగోపాల్, యుగంధర్, స్టెల్లా, కవిత, వీరన్న, కృష్ణ, పామర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల లైసెన్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**కారేపల్లి, మహా :** సింగరేణి ఎక్సైజ్ పరిధిలో మద్యం దుకాణాల లైసెన్సుల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సిఐ ఎం ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కారేపల్లి మండల కేంద్రంలో 1,2,3 షాపులు జనరల్ కు, 4వ షాపు ఎస్టీ, కామేపల్లి మండలంలో 3 దుకాణాలు ఎస్టీ, ఏన్కూరు మండలంలో మూడు దుకాణాలు ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించినట్లు పేర్కొన్నారు. అసక్తి కలవారు ఈనెల 18 లోపు రూ.3లక్షల డిడి లేదా చలానాలు తీసి జిల్లా కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఈనెల 23న లక్కీ డ్రా ద్వారా షాపుల కేటాయింపు ఉంటుందని తెలిపారు.

## పోలింగ్ లో ప్రిసైడింగ్ అధికారులే కీలకం

**కారేపల్లి, మహా :** పోలింగ్ నిర్వహణలో ప్రిసైడిరగ్ అధికారుల పాత్రే కీలక మని సింగరేణి మండల ఎంపీడీవో పి.శ్రీనివా సరావు అన్నారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల విధులలో పాల్గనే ప్రిసైడిరగ్ అధికార్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ పోలింగ్ రోజు పీవో, ఏపీవోలు చేపట్టాల్సిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో ప్రతి అంశాన్ని పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ఇచ్చే ఫారాలు, నివేదికలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి ప్రతీ విషయంలో చాలా జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు. మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ రోజు జాగ్రత్తగా సరిచూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, మాస్టర్ ట్రైనీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**ఖమ్మం,మహా:** ఎన్నికల నియామవళి అనుసరించి స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు, పకడ్బందీ బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాల, మధిర పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తల్లాడ మండలం రెడ్డిగూడెం లోని జ్యోతి జూనియర్ కాలేజ్ లలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాట్లను బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి పరిశీలించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబందించిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు కలెక్టర్ సూచించారు. మొదటి



విడతలో నిర్వహించే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్స్ లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు, రిసెప్షన్ కౌంటర్స్ నిర్వాహణ, కౌంటింగ్ హాల్ లోపల జాలీతో పెన్సింగ్, ఎలక్షన్ సిబ్బందికి, మంచినీటి, భోజన వసతులు, బ్యాలెట్ బాక్సులు తీసుకువచ్చే బస్సుల ట్రాఫిక్ నియంత్రణ, స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు పకడ్బందీగా నియమించాలని, పోలీసు కంట్రోల్ ద్వారా నిరంతర సీసీ కెమెరా పర్యవేక్షణ, మీడియా సెంటర్, వర్షం వలన ఏలాంటి జల్లు రాకుండా మరమ్మత్తులు, సరిపడా వసతులు సమకూర్చాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బోనకల్, మధిర, ఎర్రుపాలెం మూడు మండలాలు, సత్తుపల్లి మధర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాల నందు పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మూడు మండలాలు, రెడ్డిగూడెం క్రీస్తు జ్యోతి జూనియర్ కళాశాల నందు ఏన్కూర్, తల్లాడ, కల్లూరు మూడు మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.

# పొత్తులపై మంతనాలు

**భద్రాద్రి బ్యూరో, మహా:** జడ్పిటిసి ఎంపిటిసి పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పొత్తులపై మంత నాలు జరుపుతున్నారు. రిజర్వేషన్లు ప్రక్రియ పూర్తి కావడంతో భద్రాద్రి జిల్లా కేంద్రంలో సిపిఎం సిపిఐ కాంగ్రెస్ ఇతర పార్టీల పెద్దలు పొత్తుల విషయంపై చర్చలు కొనసాగిస్తున్నారు. సిపిఎం బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకునే అవకాశం ఉందని ఆ పార్టీకి చెందిన నాయకులు ఇటీవల జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం జనరల్ వారికి కేటాయించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికీ ఎస్టీ వారికి చైర్మన్ పదవి రిజర్వ్ చేయకుండా జనరల్ గా కేటాయించడం సరైన కాదని సిపిఎం నాయకులు వాపోయారు. ఇకపోతే సిపిఐ కాంగ్రెస్ తో పొత్తు కొనసాగించేందుకు ముమ్మరంగా చర్చలు జరుపుతున్నారు. బుధవారం ఎన్నికల పొత్తుల విషయంపై టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటు సిపిఐ పార్టీ ప్రధాన నాయకులు మంతనాలు జరిపారు. గెలిచే అవకాశం ఉన్నచోట సిపిఎం ఒంటరిగా పోటీ చేస్తుందని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రకటించారు. ప్రధానంగా కాంగ్రెస్ ఎక్కువ స్థానాలను గెలుచుకునే విధంగా ప్రణాళికను స్థానిక నాయకులు తయారు చేసుకునేందుకు పార్టీ పెద్దల నుండి సలహాలు సూచనలు తీసుకుంటున్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు వెలువడిన తర్వాతనే ఆయా పార్టీలు ఎన్నికల్లో ఎలా ముందుకు పోవాలో అనే ఆలోచనలో ఉన్నారు. బుధవారం రిజర్వేషన్లపై తీర్పు వెలువడాల్సి ఉండగా గురువారానికి వాయిదా పడింది. ఏది ఏమైనా హైకోర్టు తీర్పు వెలువడిన తర్వాత పలు పార్టీలు పొత్తులపై చర్చలు జరుపుకొని ఒక కొలిక్కి వచ్చే అవకాశం కనబడుతుంది. అంతేకాకుండా రాజకీయ వాతావరణం వేడెక్కనున్నది.



## అల్ట్రా సౌండ్ యంత్రం స్వాధీనం



**ఖమ్మం,మహా:** ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పి.సి. పి.ఎన్.డి.టి. చట్టం– 1994 ప్రకారం అనధికారికంగా ఉపయోగిస్తున్న పోర్టబుల్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి తెలిపారు. డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ చందు నాయక్, ఖమ్మం అర్బన్ పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని, తనిఖీ సమయంలో హిటాచీ మోడల్ యు యు బి -405 ప్లస్ పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రం, ఒక ప్రోబ్, రెండు అల్ట్రాసౌండ్ జెల్ సీసాలను సాక్షుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ యంత్రాలు నిర్దిష్ట అధికార రిజిస్ట్రేషన్ లేకుండా పనిచేస్తున్నట్లు గుర్తించామని, ఇందులో సల్లోజు వెంకటేష్ (వయసు 30, పాండురంగాపురం, ఖమ్మం రూరల్), బానోత్ హుస్సేన్ (వయసు 40, వైఎస్సార్ కాలనీ, ఖమ్మం అర్బన్) సంఘటన స్థలంలో ఉన్నారని అన్నారు. తక్షణమే పంచనామా నిర్వహించి, అధికారిక ఫిర్యాదు ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ లో పి.సి.పి.ఎన్.డి.టి. ఇతర సంబంధిత చట్టాల ఆధారంగా కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**కారేపల్లి, మహా:** జస్టిస్ గవాయిపై చెప్పు విసిరిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న సమయంలో జస్టిస్ గవాయిపై లాయర్ చెప్పు విసరడం అంటే అది ఒక వ్యక్తి పై కాకుండా ,వ్యవస్థపై , అంతేకాక రాజ్యాంగం మీద దాడి లాంటిదని అభిప్రాయపడ్డారు. ఇది పూర్తిగా రాజ్యాంగ స్ఫూర్తి కి వ్యతిరేకమన్నారు. ఏదైనా విషయం ఉంటే చట్టపరంగా చూసుకోవాలి తప్ప, భౌతిక దాడులు చేయడం సరికాదన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిని ,ప్రేరేపించిన వారిని చట్టపరంగా శిక్షించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

## నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు



**ఖమ్మం, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 9న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఎంపీటీసీ, జెడ్పిటిసి పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు. అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 11 వరకు ప్రతిరోజు ఉదయం 10-30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు.

## ఆనంద దీపావళి జరుపుకునేలా పటిష్ట చర్యలు చేపట్టాలి

**ఖమ్మం,మహా:** జిల్లా ప్రజలు సురక్షిత, ఆనందమయ దీపావళి జరుపుకునేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో దీపావళి టపాసుల షాపుల ఏర్పాట్లు, చేపట్టాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దీపావళి పండుగకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. పోలీస్, మునిసిపల్, రెవిన్యూ, పంచాయతీ తదితర శాఖలన్ని సమన్వయంతో పనిచేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్థానిక ఎస్ఆర్ బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో టపాసుల షాపుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. షాపుల ఏర్పాటు అనుమతుల మంజూరు లో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. అగ్నిమాపక శాఖ ఎన్ఓసి, మునిసిపల్, గ్రామ పంచాయతీ అనుమతులు ఉండాలన్నారు.

## సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా కార్యాచరణ

**ఖమ్మం,మహా:** జిల్లాలో వానాకాలం (ఖరీఫ్)- 2025-26 ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా పటిష్ట కార్యాచరణ చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో 2.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు విజయవంతంగా జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం 3.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# బీఆర్ఎస్ పవర్‌లోకి వస్తోంది





**ఖమ్మం, మహా:** గ్రామ రాజకీయాలను శాసించే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా ముఖ్యమైనవని,ఇవి నాయకులకు ఆక్సిజన్ వంటివని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా,ఏ రూపంలో వచ్చినా కూడా బీఆర్ఎస్ సిద్ధమేనని, విజయఢంకా మోగించడం తథ్యమన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఖమ్మంలో బుధవారం సప్తపది ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,22 నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి రాష్ట్రం 10 ఏండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చాక,మన నాయకులు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక గొప్పగా చక్కదిద్దుతారన్నారు. కాంగ్రెస్ నాయకులు అలవికాని 432 హామీలిచ్చి,వాటిని అమలు చేయకుండా,ప్రతిపక్ష నాయకులు,పాత్రికేయులపై అక్రమంగా కేసులు పెడుతూ "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతున్నారని ఎంపీ రవిచంద్ర తూర్పారబట్టారు.ప్రజలు ఛీత్కరించుకుంటుండడంతో దిక్కుతోచని పాలకులు తమలో తాము గొడవలు పెట్టుకుంటూ మరింత పల్చనవుతున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అధికార పక్షం నాయకుల ప్రోద్బలంతో కేసులు బనాయిస్తున్నా భయపడవద్దని,ఖమ్మం జిల్లా పోరాటాల ఖిల్లా అని,మన నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై కూడా కేసులు పెట్టడం జరిగిందన్నారు.సీనియర్ జర్నలిస్టు సాంబశివరావుపై కేసు పెడితే పాత్రికేయులందరూ ఐకమత్యాన్ని చాటి చెప్పి ఆయనకు బాసటగా నిలిచారని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.అదే సంఘటిత శక్తిని మనమందరం కూడా ప్రదర్శిస్తూ సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల అధికార పార్టీ నుంచి రాష్ట్రమంతటా కూడా బీఆర్ఎస్ లోకి బాగా వలసలు పెరిగిపోయాయని,ఒక నెల రోజులు మనమందరం కష్టపడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగించడం ఖాయమన్నారు.పంచాయతీ ఎన్నికలలో పట్టణాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు,ఆ తర్వాత జరిగే మునిసిపల్ ఎన్నికలలో గ్రామాల నాయకులు పరస్పర సహకారం,సమన్వయంతో పని చేయడం ద్వారా ఘన విజయాలు నమోదు చేద్దామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తద్వారా ఖమ్మం జిల్లా రాజకీయ చిత్రపటాన్ని మార్చేయడంతో పాటు రాష్ట్రంలో పెనుమార్పునకు బాటవేద్దామని,2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చి కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి,బానోతు చంద్రావతి,జేడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్,పార్టీ నాయకులు ఉప్పల వెంకటరమణ, బమ్మెర రాంమూర్తి, పగడాల నాగరాజు,తిరుమలరావు,బెల్లం వేణుగోపాల్,బానోతు మంజుల,కట్టా అజయ్ కుమార్, గిరిబాబు,కట్టా కృష్ణార్జునరావు తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ జిందాబాద్"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# రైతు కుటుంబం నుంచి నాయకత్వం



**సత్తుపల్లి, మహా:** 1978లో బీహార్, దర్భంగా జిల్లాలో రైతు కుటుంబంలో జన్మించిన యువకుడు, చిన్ననాటి నుండే దేశభక్తి, సేవా భావంతో పెరిగారు. ఏబీవీపీ కార్యకర్తగా, ఎన్సిసి కాండిడేట్‌గా చురుకుగా పాల్గొని, "భారత్ మాత సేవ" ప్రస్థానం ప్రారంభించారు. 1997లో వ్యాపార కారణంగా సత్తుపల్లికి వచ్చి, కుటుంబంతో ఖమ్మం జిల్లాలో స్థిరపడారు. ప్రజల సమస్యలకు అంకితభావంతో, భారతీయ జనతా పార్టీ సాధారణ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, క్రమంగా బూత్ అధ్యక్షుడు, మండల అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి, ఇప్పుడు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎదిగారు. 1978లో బీహార్, దర్భంగా జిల్లాలో రైతు కుటుంబంలో జన్మించిన యువకుడు, చిన్ననాటి నుండే దేశభక్తి, సేవా భావంతో ఎదిగారు. విద్యాభ్యాసం సమయానికి అఖిల భారత విద్యార్థి పరిషత్ కార్యకర్త, ఎన్సిసి కాండిడేట్‌గా చురుకుగా పాల్గొని, దేశ సేవలో అడుగుపెట్టారు. 1997 ఆగస్టులో వ్యాపార కారణంగా సత్తుపల్లికి వచ్చి, కుటుంబంతో ఖమ్మం జిల్లాలో స్థిరపడిన ఆయన, స్థానిక సమస్యలను తెలుసుకుని, ప్రజలతో మమేకమై పనిచేశారు. 2009లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకొని, క్రమంగా బూత్ అధ్యక్షుడు, మండల అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి పదవులు చేపట్టారు. సత్తుపల్లిమండల అధ్యక్షుడిగా 2015-2020 మధ్య సత్తుపల్లిమండల అధ్యక్షుడిగా ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పోరాటం చేశారు. పేదవారి కోసం, స్థానిక అభివృద్ధి కోసం వారంపాటు సత్తుపల్లి జైలులో ఉండటం ఆయన ప్రజాసేవ తపనకు నిదర్శనం. ప్రస్తుతంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి, ప్రజల సంకల్పం, సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారు. తెలంగాణ బీజేపీ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వం నుండి ప్రత్యేక అభినందనలు అందుకుంటూ, స్థానిక సమస్యలపై చురుకైన నాయకత్వం, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం, పార్టీ పట్ల అంకితభావం ఆయన రాజకీయ లక్షణాలు.రానున్న కాలంలో ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసే పార్టీని అగ్ర నిలుపుతానని ఈ సందర్భంగా సుదర్శన్ మిశ్రా అన్నారు. తనపై నమ్మకం నుంచి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఈ బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, ఏ విధంగా జాతీయ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.


# చంద్రబాబుతో ఖమ్మం టిడిపి నేతలు భేటీ



**ఖమ్మం , మహా:** తెలంగాణ తెలుగుదేశంపార్టీ కీలక నాయకులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బుధవారం నాడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణలో పార్టీ పరిస్థితులు, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో టీడీపీ స్థితిగతులు, నాయకుల సమన్వయం, కేడర్ చైతన్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు, జిల్లాలో పార్టీని మరింత బలపరచడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు, ప్రతి గ్రామంలో టీడీపీ పతాకం ఎగరాలన్నదే లక్ష్యంగా పనిచేయాలని, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలు, విజయాలు మరింత బలంగా ప్రతిధ్వనించేలాగా కృషి చేయాలని అన్నారు, పార్టీ పునరుజ్జీవనానికి కొత్త వ్యూహాలతో ముందుకు సాగాల్సిన సమయం వచ్చిందని చంద్రబాబు స్పష్టం చేశారు, ఈ సమావేశంలో చంద్రబాబు ఖమ్మం జిల్లా నాయకుడు వనమా వాసును ప్రత్యేకంగా అభినందించారు. ఖమ్మం జిల్లాలో టీడీపీని గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తూ కేడర్‌లో కొత్త ఉత్సాహం నింపుతున్న వాసు కృషిని సీఎం ప్రశంసించారు, ఖమ్మం రాజకీయాల్లో టీడీపీకి తిరిగి ఊపునివ్వడానికి వాసు చూపుతున్న కృషి గమనించదగ్గదని తెలిపారు, పార్టీ కోసం వాసు చేస్తున్న కృషి కొనసాగించాలని సూచించారు. వాసు చేపడుతున్న కార్యక్రమాలు స్థానిక స్థాయిలో జరుగుతున్న మార్పులను వాసిరెడ్డి రామనాదం, కూరపాటి వెంకటేశ్వర్లు, తదితర నేతలు చంద్రబాబుకు వివరించారు. జిల్లాలో టీడీపీ బలోపేతానికి కేడర్ పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యలపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు, వాసును తనతో నిరంతరం టచ్‌లో ఉండాలని పార్టీ కార్యక్రమాలపై నేరుగా సమాచారం పంచాలని సూచించారు ఈ భేటీ టీడీపీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది, ఖమ్మం జిల్లాలో టీడీపీకి ఇది కొత్త ఊపునిచ్చే పరిణామంగా నేతలు భావిస్తున్నారు, చంద్రబాబు సూచనలతో ఖమ్మం జిల్లాలో పార్టీకి నూతన జోష్ వచ్చిందని టీడీపీ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

09
FOLLOW: @ANNTELUGU
9-10-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# మిర్చి మార్కెట్‌లో ఆంధ్ర వ్యాపారి ఆధిపత్యం!




**మధిర,మహా:** మధిర వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి వ్యాపారం చుట్టూ వింత కుతంత్రాలు చోటుచేసుకుంటున్నాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉన్నా, అధికారుల పర్యవేక్షణ ఉన్నా అదే పాత తంతు, అదే ఆంధ్ర వ్యాపారస్తుడి ఆధిపత్యం కొనసాగుతోందని వ్యాపార వర్గాల వాదన. కొంతమంది కోల్డ్ స్టోరేజ్ సిబ్బంది అతడి ఆదేశాలకే లోబడుతున్నారని, రైతుల మిర్చిని "మార్కెట్ రేటు"కు కాకుండా "ఆంధ్ర రేటు"కే అమ్మేలా ఒత్తిడి తీసుకువస్తున్నారని సమాచారం. ఈ వ్యవహారం ఇప్పుడు ఏఎంసీ చైర్మన్, మార్కెట్ శాఖ అధికారులకు తలనొప్పిగా మారింది. స్థానిక వ్యాపారులు, రైతులు, సిబ్బంది మధ్య చెలరేగిన అనుమానాలు మధిర మార్కెట్ యార్డ్ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయిలి

## కోల్డ్ స్టోరేజ్‌లలో కూరుకుపోయిన కుతంత్రం.

మధిరలోని కొన్ని కోల్డ్ స్టోరేజీలు అధికారికంగా రైతుల సరుకును భద్రపరిచే చోట్లుగా ఉన్నప్పటికీ, ఆచరణలో ఒకే వ్యాపారికి సేవలు అందిస్తున్నాయనే ఆరోపణలు ముదురుతున్నాయి. ఒక ఆంధ్ర వ్యాపారి ఇచ్చే కమిషన్ ఆశతో కొంతమంది గుమస్తాలు రైతులను దారి మళ్లిస్తున్నారని వ్యాపార వర్గాల వాదన. మార్కెట్‌లో ఇతర వ్యాపారులు కూడా వేలం వేస్తున్నప్పటికీ, వారి ఆఫర్లు లెక్కచేయకుండా ఆ వ్యాపారికే సరుకు అప్పగించే పద్ధతి నెలకొంది. రైతులు మార్కెట్ యార్డుకి సరుకు తీసుకువచ్చి, వివిధ వ్యాపారుల రేట్లు తెలుసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలి. కానీ ఈ తంతులో రైతుల మిర్చి ఇప్పటికే కోల్డ్ స్టోరేజ్‌లలో 'అప్పలంగా' కట్టబడి, ఆంధ్ర వ్యాపారికే వెళ్తుందని తెలిసి వ్యాపార వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. "మేము అడిగితే జవాబు లేదు, ఫోన్ చేస్తే ఎత్తరు" అని కొంతమంది వ్యాపారులు వ్యాఖ్యానిస్తున్నారు.

## మార్కెట్లో బహిరంగపోరాటం?

ఇలా కొనసాగితే మధిర మార్కెట్‌లో వ్యాపార అసమానతలపై బహిరంగ పోరాటం తప్పదని స్థానిక వ్యాపారులు హెచ్చరిస్తున్నారు. "రైతు ధనాన్ని మిర్చి వ్యాపారమనే పేరుతో దోచుకోవడాన్ని ఇక సహించం. కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం, ఏఎంసీ చైర్మన్‌లు సమాధానం చెప్పాలి" అంటూ ఆగ్రహం వ్యక్తమవుతోంది. మధిర మిర్చి మార్కెట్‌లో ఆంధ్ర వ్యాపారి ఆధిపత్యం ఇది కేవలం వ్యాపార అసమానత మాత్రమే కాదు, రైతు హక్కుల ఉల్లంఘనగా మారిందని వ్యవసాయ వర్గాలు అభిప్రాయప డుతున్నా యి. మధిర వ్యవసాయ మార్కెట్ ఒకప్పుడు రైతుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. కానీ ఇప్పుడు కొందరి కమిషన్ ఆశ, అధికారుల నిర్లక్ష్యం, వ్యాపార లాబీల ఆధిపత్యం రైతుల నష్టానికి దారి తీస్తోంది. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరగాలని, రైతుల ప్రయోజనాలను కాపాడాలని స్థానిక ప్రజాభిప్రాయం ఏకగ్రీవంగా మారుతోంది.

## రైతుల ఆవేదన.. అధికారుల మౌనం...

"మా మిర్చి ఎవరికి అమ్మాలి అన్నది మేమే నిర్ణయించాలి, కానీ కోల్డ్ స్టోరేజ్‌లో సిబ్బంది మన సరుకును ఆంధ్ర వ్యాపారికే కట్టేస్తున్నారు" అని కొంతమంది రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎన్నోసార్లు ఏఎంసీ చైర్మన్, మార్కెట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లభించలేదని వారు చెబుతు న్నారు. కొంతమంది రైతులు ఈ అవకతవకలపై ఆధారాలతో జిల్లా కలెక్టర్, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

## లైసెన్స్‌కి లంచం.. వ్యాపారానికి బంధం

మధిర మార్కెట్‌లో మిర్చి వ్యాపారం చేయాలంటే లైసెన్స్ తప్పనిసరి. అయితే ఆ లైసెన్స్ కోసం పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ అవుతున్నాయని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. రైతుల మద్దతుతో సరుకు కొనుగోలు చేసే స్థానిక వ్యాపారులు ఈ అన్యాయాన్ని ఎదుర్కోవలసి వస్తోంది. "మా లైసెన్స్‌లను జాప్యం చేసి ఆంధ్ర వ్యాపారికే వీలు కల్పిస్తున్నారు" అనే ఆరోపణలు కూడా వెలువడుతున్నాయి. మధిర మార్కెట్ యార్డ్‌లో రైతుల మద్దతుతో రూపుదిద్దుకున్న వ్యాపార స్వేచ్ఛను కొందరు ముద్రలతో మూసివేయడానికి ప్రయత్నిస్తున్నారని స్థానిక వ్యాపారులు వాపోతున్నారు.